సాక్షి
అన్నమయ్య జిల్లా
సోమవారం, 11, మార్చి, 2024



గంగమ్మ జాతర.. చూసొద్దామా!

అనంతపురం గంగమ్మ జాతర సోమవారం ప్రారంభం కానుంది. లక్షల్లో భక్తులు తరలి రానున్నారు. నిర్వాహకులు బారికేడ్లు, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. -8లో



ఉత్సాహంగా బండలాగుడు పోటీలు

త్రేతేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా హత్యరాలలో ఆదివారం అన్నమయ్య, వైఎస్సార్‌జిల్లాల స్థాయిలో నిర్వహించిన బండలాగుడు పోటీలు ఉత్సాహంగా సాగాయి. -8లో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్ఠం	గరిష్ఠం
మొదటిరకం	రూ.250	రూ.320
రెండోరకం	రూ.150	రూ.248



మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 50 మెట్రిక్ టన్నులు

పట్టుగూళ్ల ధరలు (రూ.లో)

రకం	కనిష్ఠం	గరిష్ఠం
బైవోల్టిన్	325	433
సీబీ	-	-



మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 1025.620 కిలోలు

న్యూస్‌రీల్

గంగమ్మ జాతరకు 50 బస్సులు

కడప కోటిరెడ్డిసర్కిల్: లక్కిరెడ్డిపల్లె గంగమ్మ జాతరకు కడప రీజియన్ నుంచి 50 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి పొలిమేర గోపాల్‌రెడ్డి తెలిపారు. కడప నుంచి 25 బస్సులు నడుస్తాయన్నారు.వీటిలో రూ. 80 చార్జిగా నిర్ణయించామన్నారు. పులివెందుల డిపో నుంచి వేంపల్లె మీదుగా 25 బస్సులు నడుపుతున్నామన్నారు. పులివెందుల నుంచి రూ. 130, వేంపల్లె నుంచి రూ. 80 సాధారణ చార్జీలతో బస్సులు నడుపుతున్నామని ఆయన వివరించారు.

బలిజసేన జిల్లా అధ్యక్షుడిగా నరసింహ



రాజంపేట టౌన్: అన్నమయ్య జిల్లా బలిజసేన అధ్యక్షుడిగా రాజంపేట మండలం భువనగిరిపల్లెకు చెందిన కెఎస్.నరసింహ నియమితులయ్యారు. ఈ విషయాన్ని ఆయన ఆదివారం ఇక్కడి విలేకరులకు తెలిపారు. బలిజసేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్ తనను జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పేద బలిజల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

సకాలంలో హౌసింగ్ బిల్లుల చెల్లింపు



ఇన్‌చార్జ్ హౌసింగ్ పీడీ శివయ్య

తంబళ్లపల్లె: ఎన్నికల కోడ్‌తో సంబంధం లేకుండా హౌసింగ్ బిల్లులు లబ్ధిదారులకు సకాలంలో చెల్లిస్తామని.. జిల్లా కలెక్టర్ అభిశక్త్ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలో రోజుకు రూ.కోటి ఖర్చుచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జ్ హౌసింగ్ పీడీ శివయ్య తెలిపారు. జిల్లాలో రూ.14.32కోట్ల అంచనాతో 79,542 ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. ఎన్నికలకోడ్ రాగానే బిల్లులు నిలిచిపోతాయనే అపోహలు వీడాలన్నారు. ఈ విషయాన్ని లబ్ధిదారులకు చెప్పాలని హౌసింగ్ సిబ్బందికి సూచించారు. జిల్లాలో ప్రతి రోజు 1500 ఇండ్లు స్టేజ్‌లు మారేలా సిబ్బంది చొరవ చూపాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

భద్రకాళీ సమేతుడికి పూలంగి సేవ



పూలంగి సేవ నిర్వహిస్తున్న అర్చకులు

రాయచోటిటౌన్ : రాయచోటి శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి భద్రకాళీ సమేత స్వామి వారికి పూలంగి సేవ నిర్వహించారు.కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన రంగు రంగుల పూలతో స్వామి, అమ్మవార్లను అలంకరించారు. రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజాము వరకు పూలంగి సేవ నిర్వహించారు. తెల్లవారాక స్వామి వారికి అలంకరించిన పూలను భక్తులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి అధ్యక్షురాలు విజయ, ఈవో డివి రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలంరెడ్డి దశరథరామిరెడ్డి, వేద పండితులు ప్రవణానందగిరి స్వామి (నర్రా వెంకట భాస్కర్ సిద్ధాంతి) పాల్గొన్నారు.

పులివెందుల సిగలో మరో కలికితురాయి!



వైఎస్సార్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి



మినీసెక్రటేరియట్

- నేడు డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ మెడికల్ కళాశాల జాతికి అంకితం
- మొత్తం రూ.861.8కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించనున్న సీఎం

సాక్షి ప్రతినిధి, కడప: 'పేదల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి నాన్న రెండు అడుగులు ముందుకేస్తే, ఆయన కొడుకుగా నాలుగు అడుగులు ముందుకేస్తా... మీ బిడ్డగా నాక్కావాల్సింది మీ ప్రేమాభిమానాలు..ప్రతి ఇంట్లో ఉన్నట్లుగా నాన్న ఫొటో పక్కన నా ఫొటో కూడా చేరాలి'విపక్షనేతగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలివి. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అచ్చం అలాగే పేదలకు పెన్నిధిగా మారారు. సమగ్రాభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారు. పుట్టిన గడ్డ వైభోవపేతానికి విశేషకృషి చేస్తున్నారు. దీంతో పులివెందుల శిగలో మరో కలికితురాయి వచ్చి చేరింది. రూ.861.84 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను సోమవారం జాతికి అంకితం చేయనున్నారు. ఓవైపు జిల్లా కేంద్రమైన కడపను మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దారు. అత్యాధునిక వైద్య సేవలకు నిలయంగా నెలకొల్పారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చారు. మరోవైపు పుట్టిన గడ్డ పులివెందుల రుణం తీర్చుకునేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారు. ఏపీఎంఎస్ఐడీసీ (ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ద్వారా రూ.500కోట్లతో ప్రభుత్వ మెడికల్ కళాశాలను నిర్మించారు. పార్లమెంట్‌పరిధిలో ఒక మెడికల్ కళాశాల నిర్మించాలని సంకల్పించిన సీఎం, డిసెంబర్ 26, 2019న పులివెందులలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు.తర్వాత రెండేళ్లు కోవిడ్ వైరస్ కారణంగా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. 50 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 627 పడకల వసతి గల ఆస్పత్రి, ఏడాదికి 150 మెడికల్ సీట్లు, 60 నర్సింగ్ సీట్లల్లో విద్యార్థులు విద్యను అభ్యసించేలా నెలకొల్పారు. జీ ప్లస్ 3గా నిర్మించిన ఈ భవనాలు ఒక్కొక్క ఫ్లోర్ 37,300 చదరపు అడుగులతో చేపట్టారు. రాబోయే విద్యాసంవత్సరానికి మెడికల్ కళాశాల అందుబాటులోకి వచ్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారు.

అందుబాటులోకి ఆదిత్య బిర్లా గార్మెంట్స్

పులివెందుల కేంద్రంగా నూతనంగా నిర్మించిన ఆదిత్య బిర్లా గార్మెంట్స్ యూనిట్‌ను సైతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ప్రారంభించనున్నారు. 16 ఎకరాల విస్తీర్ణంలో రూ.175 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ సంస్థ నిర్మాణానికి 2021 డిసెంబర్ 24న శంకుస్థాపన చేశారు. ఉత్పత్తి ఆధారిత ప్రయోజనాల (పీఎల్ఐ) పథకంలో భాగంగా ఆదిత్య బిర్లా గ్రూప్ టెక్స్‌టైల్స్, బ్రాండెడ్ గార్మెంట్స్ తయారీ యూనిట్‌ను నెలకొల్పింది. ఏటా 24లక్షల గార్మెంట్స్ తయారీ సామర్థంతో నెలకొల్పిన ఈ యూనిట్‌లో 2100 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ ఉపాధి కల్పించేలా తీర్చిదిద్దారు. తొలిదశగా 500మందికి ఉద్యోగాలు కల్పించారు.

వైఎస్సార్ మెమోరియల్ పార్క్

ఇడుపులపాయ కేంద్రంగా రూ.39.13 కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ మెమోరియల్ పార్క్‌ను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఇందులో 48 అడుగుల దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహంతోపాటు, ఆడియో విజువల్, ఫొటో గ్యాలరీ, పెవిలియన్ బ్లాక్స్‌తోపాటు, రెస్టారెంట్, చిల్డ్రన్స్ పార్క్, గార్డెన్స్ నిర్మించారు. పులివెందుల సమీపంలో రూ.66 కోట్లతో 100 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఉలిమెల్ల లేక్‌ను ప్రారంభించనున్నారు. మ్యూజికల్ లేజర్ ఫౌంటేన్, కిడ్స్‌ప్లే ఏరియా తదితర సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చారు. మరో రూ.20 కోట్లతో నిర్మించిన బ నానా ప్యాక్ హౌస్‌ను ప్రారంభించనున్నారు. మొత్తంగా పులివెందుల నియోజకవర్గంలో రూ.861.84కోట్ల అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి సోమవారం ప్రారంభించనున్నారు.

ఏర్పాట్ల పరిశీలన

పులివెందుల రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 11వ తేదీ పులివెందుల ప్రాంతంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన పర్యటించే ప్రాంతాలను జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్.పరిశీలించారు. ముందుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించే వైఎస్సార్ మెడికల్ కళాశాల, కళాశాలలోని భవనాలను పరిశీలించారు. అనంతరం బనానా ఇంటిగ్రేటెడ్ ప్యాక్‌హౌస్, మినీ సెక్రటేరియట్ భవనాన్ని, వైఎస్సార్ సర్కిల్ బోలేవార్డు షాపింగ్ కాంప్లెక్స్ గాంధీ సర్కిల్, ఉలిమెల్ల లేక్ ఫ్రంట్, అక్కడే నూతనంగా నిర్మించిన ఆదిత్యా బిర్లా గార్మెంట్ లిమిటెడ్ ఇండస్ట్రీని, సంయుగ్లాస్ ఇండస్ట్రీని వారు పరిశీలించారు.

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు: ఎస్పీ

పులివెందుల: ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల11 జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పోలీసులకు సూచించారు. ఆదివారం ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ కడప ఎయిర్ పోర్టు, పులివెందుల హెలీప్యాడ్, ప్రారంభోత్సవాలు జరిగే ప్రాంతాల్లో గట్టి భద్రత ఏర్పాటు చేయాలన్నారు.అదనపు ఎస్పీ సుధాకర్,స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌బ్యూరో అదనపు ఎస్పీ వెంకటరాముడు, కర్నూల్ అదనపు ఎస్పీ నాగరాజు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రణాళికాబద్ధంగా పులివెందుల నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టారు. పులివెందులలో మెడికల్ కళాశాలను జాతికి అంకితం చేయనున్నారు. సొంతగడ్డ పులివెందులను సుందరంగా, రమణీయంగా తీర్చిదిద్దారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం అనునిత్యం కృషి చేశారు. నూతనంగా ఆదిత్య బిర్లా గార్మెంట్స్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

– వైఎస్ అవినాష్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు, కడప

సీఎం ప్రణాళిక మేరకే..



రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పారిశ్రామికప్రగతికి విశేష కృషి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా, పులివెందుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించారు. అందులో భాగంగా మెడికల్ కళాశాల అందుబాటులోకి రానుంది. పులివెందుల సుందర పట్టణంగా మారింది. ఒక్కమాటలో చెప్పాలంటే పులివెందుల ముఖ్యమంత్రి కలలకు కార్యరూపంగా నిలవనుంది.

– విజయరామరాజు, కలెక్టర్, వైఎస్సార్ జిల్లా

నేడు స్పందన

రాయచోటి: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని సోమవారం యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. ఈ ఆదివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతోపాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యథావిధిగా స్పందన ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.

పది మూల్యాంకనంలో కోడింగ్ కీలకం



మాట్లాడుతున్న ఆర్‌జేడీ రాఘవరెడ్డి

రాయచోటి: పదోతరగతి పరీక్షల మూల్యాంకనంలో కోడింగ్ అత్యంత కీలకమని ఆర్‌జేడీ రాఘవరెడ్డి అన్నారు. ఆదివారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని అజయ్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన పదోతరగతిలో కోడింగ్ విధానంపై రాయలసీమ స్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయలసీమలోని 8 జిల్లాల విద్యాశాఖ అధికారులు, అసిస్టెంట్ కమిషనర్లు, చీఫ్ కోడింగ్ అధికారులు, అసిస్టెంట్ కోడింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడప ప్రాంతీయ సంచాలకులు రాఘవరెడ్డి మాట్లాడుతూ పదోతరగతి మూల్యాంకనంలో కోడింగ్ విధానంలో ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా, ఒక విద్యార్థి కూడా నష్టపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం రీసోర్స్ పర్సన్ సుంకర రామకృష్ణ కోడింగ్ ప్రక్రియలో మొదటిరోజు నుంచి చివరి రోజు వరకు ఎలా చేయాలో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారిణి మీనాక్షి, అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిణి వరలక్ష్మీ, కడప జిల్లా విద్యాశాఖ అధికారిణి అనురాధ, ఏడీ ప్రసాద్ బాబు, డీసీఈబీ సెక్రటరీ నాగముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోడూరు నీటి కష్టాలకు చెక్

- 12.5కోట్లతో వాగేటికోన రిజర్వాయర్ పునరుద్ధరణ పనులు పూర్తి
- రిజర్వాయర్ శిలాఫలకాన్ని ప్రారంభించిన ప్రభుత్వవిప్ కొరముట్ల



రిజర్వాయర్ శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు: కోడూరు మండలంలోని వాగేటికోన రిజర్వాయర్ పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. పునరుద్ధరించిన రిజర్వాయర్ శిలాఫలకాన్ని ఆదివారం ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ప్రారంభించారు. అనంతరం నీటిలో దిగి గంగమ్మతల్లికి పుష్పాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ 50 ఏళ్లుగా ఎన్ని ప్రభుత్వాలు మారినా వాగేటికోన రిజర్వాయర్‌ను పునరుద్ధరించి చుక్కనీరుకూడా నింపాలనే ఆలోచన చేయలేదన్నారు. ఈ ప్రాంతంలోని 30 గ్రామాల ప్రజలను , 2వేల మంది ఆయకట్టు రైతుల బాధలను తెలుసుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. తక్షణం స్పందించిన సీఎం జగనన్న వాగేటికోన రిజర్వాయర్ పునరుద్ధరన పనులకు 12.50 కోట్లు నిదులు మంజూరు చేశారన్నారు. మంచి నాణ్యతతో పనులను పూర్తి చేయడంతో ప్రస్తుతం రిజర్వాయర్‌లో 0.8 టీఎంసీల నీరు నిల్వ ఉంటుందన్నారు. దీనితో 30 గ్రామాల ప్రజలకు తాగు నీరు, 5వేల ఎకరాలలో ఉన్న ఆయకట్టు రైతులకు సాగునీరు పుష్కలంగా అందుతాయన్నారు. నాడు వైఎస్సార్ తర్వాత నేడు వైఎస్ జగన్ హయాంలోనే ప్రాజెక్టులు, రిజర్వాయర్ పనులకు శ్రీకారం చుట్టి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రగతి పరవళ్లు తొక్కుతూ, రైతు కళ్లల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. అనంతరం ఆయా గ్రామాల ప్రజలు, ఆయకట్టు రైతులు ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, జెడ్పీటీసీ రత్నమ్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆదామ్‌సాహెబ్, వెంకటరెడ్డి, సర్పంచ్‌లు రామక్రిష్ణ, చెంగల్‌రెడ్డి, సుజాత, ఎంపీటీసీ షఫీ, మాజీ సర్పంచ్ రామరాజు, నాగేంద్రరాజు, సిద్దయ్య, ప్రవీణ్, చంద్ర, ఇరిగేషన్ జిల్లా నీటిపారుదలశాఖ అధికారి వెంకటరామయ్య, ఇరిగేషన్ డీఈ చంగల్‌రాయుడు, కాంట్రాక్టర్ నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న చేసిన మేలును వివరిద్దాం

- సుండుపల్లెలో రూ.10వేల కోట్లతో పంప్‌స్టోరేజి ప్రాజెక్టు
- కార్యకర్తల సంక్షేమానికి సీఎం ప్రత్యేక దృష్టి
- సుండుపల్లెలో రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి వెల్లడి



సుండుపల్లెలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఆత్మీయసమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి. పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి


సుండుపల్లె(రాజంపేట): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన మేలును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రాజంపేట లోక్‌సభ సభ్యుడు పీవీ మిథున్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎంసీఆర్ కళ్యాణమండపంలో సుండుపల్లె ఆత్మీయ కార్యకర్తల సమావేశానికి ఎంపీ హాజరై మాట్లాడారు. కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టి సారించారని గుర్తుచేశారు. ఐదేళ్ల పాలనలో రెండేళ్లలో కరోనాతో అనేక ఇబ్బందులు తలెత్తాయని గుర్తుచేశారు. ధైర్యంగా మనప్రభుత్వం కరోనా మహమ్మారిని ఎదుర్కొని, ప్రజారోగ్యాన్ని కాపాడుకోవడం జరిగిందన్నారు.

సుండుపల్లె, వీరబల్లిలో పంప్‌స్టోరేజీ ప్రాజెక్టులు

వీరబల్లి మండలంలో రూ. 12వేల కోట్లతో పంప్ స్టోరేజీ ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయన్నారు. సుండుపల్లెలో రూ.10వేల కోట్ల వ్యయంతో పంప్ స్టోరేజి మెగా ప్రాజెక్టు వస్తుందని, సర్వే జరుగుతోందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కరెంటు ఉత్పత్తి జరుగుతుందని, ఫలితంగా ఈ ప్రాజెక్టు ద్వారా ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని వెల్లడించారు. సీఎస్ఆర్ ద్వారా గ్రామాల అభివృద్ధి చేసుకోవచ్చునన్నారు. ఎన్నికల తర్వాత టెండర్లను పిలుస్తామన్నారు. ఝరికోన కెనాల్స్ సర్వే పూర్తి అయిందని, భూసేకరణ చేసి, టెండర్లు పిలుస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై అంశాలను గుర్తించి తాను, ఎమ్మెల్యే , జడ్పీచైర్మన్‌లు ఇటీవల ముఖ్యమంత్రిని కలిసి కోరామని వివరించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి,రాజంపేట నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రెండవసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. పార్టీ క్యాడర్ ఒకే తాటిపైకి వచ్చి సమన్వయంతో పనిచేసి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంను తిరిగి రెండవ సారి తెచ్చుకునేందుకు ప్రతి ఒక్కరు కష్టించిపనిచేయాలన్నారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో మండలపార్టీ కన్వీనరు రామస్వామి రెడ్డి, రాష్ట్ర టూరిజండైరక్టరు అజంతమ్మ, నేతలు గాలి వీటి మదన్‌రెడ్డి, ఎర్రపురెడ్డి అజయ్‌రెడ్డి, ఎంపీపీ రాజమ్మ, జెడ్పీటీసీ షేక్ ఇస్మాయిల్, సింగల్‌విండో అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, జేసీసీ కన్వీనరు రహిమాన్‌ఖాన్‌తోపాటు పలువురు సర్పంచులు, ముఖ్యనేతలు, స్థానికసంస్థల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీలు, ఎమ్మెల్యే, జడ్పీచైర్మన్‌లను స్థానిక నేతలు శాలువాలతో సన్మానించారు.

క్లుప్తంగా

గంగమ్మతల్లికి పూజలు



లక్కిరెడ్డిపల్లి : వేలాది భక్తుల కోలాహలం నడుమ చాగలగుట్ట పల్లె గంగమ్మతల్లి జాగారం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఎంపీపీ ద్విరేపుల సుదర్శన్ రెడ్డి, తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ఆర్కెస్ట్రా వీక్షించిన యువత కేరింతలతో ఉర్రూతలూగింది. లక్కిరెడ్డిపల్లెకు చెందిన బీసీ యువనాయకులు లల్లూ యాదవ్ ఆధ్వర్యంలో 2వేల మందికి అన్నదానం చేశారు. చాగలగుట్టపల్లె అమ్మవారి ఉత్సవ విగ్రహం ఎదుట భక్తులు బోనాలు సమర్పించారు. కృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి వంశీయులు తీర్థప్రసాదాలను అందజేశారు.

విషద్రావణం తాగి అస్వస్థత

మదనపల్లె : కటింగ్ చేసుకునేందుకు సెలూన్‌కు వెళ్లిన ఓ యువకుడు షాపులోని ద్రావణాన్ని జ్యూస్‌గా భావించి తాగడంతో అస్వస్థతకు గురైన సంఘటన ఆదివారం మదనపల్లెలో జరిగింది. పట్టణంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతానికి చెందిన అజయ్‌కుమార్(21) కటింగ్ చేసుకునేందుకు సెలూన్ షాపునకు వెళ్లాడు. అక్కడ బాటిల్‌లో నీలిరంగులో ఉన్న ద్రావణాన్ని స్ట్రింగ్ జ్యూస్ అనుకుని పొరపడి తాగేశాడు. దీంతో అస్వస్థతకు లోనైన అజయ్‌కుమార్ కళ్లు తిరిగి పడిపోవడంతో గమనించిన స్థానికులు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

వ్యక్తి అదృశ్యం

రామాపురం : మండలంలోని హసనాపురం పంచాయతీ పప్పిరెడ్డిగారిపల్లెకు చెందిన గరిక పాటి వెంకటబాల మురళీ(30) అనే వ్యక్తి ఈనెల 6వ తేదీ నుంచి కనిపించడం లేదని అతని భార్య చిన్నరెడ్డమ్మ ఆదివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ వీఎల్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. వెంకట బాల మురళీకి రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డులోని శివాలయం సమీపంలో నివాసం ఉంటున్న ఆకుల శంకరయ్య కుమార్తె చిన్నరెడ్డమ్మతో మూడేళ్ల క్రితం వివాహమైంది. మురళీ అదే గ్రామంలో పూజారిగా పని చేస్తూ జీవనం సాగించేవాడు. వీరికి ఒక పాప, ఒక బాబు ఉన్నారు. భర్త ఆచూకీ కోసం చుట్టుపక్కల బంధువుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది.

గంగమ్మ జాతర.. చూసొద్దామా!

- నేటి నుంచి ప్రారంభం కానున్న అనంతపురం గంగమ్మ జాతర
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ



గొల్లపల్లె గంగమ్మ దేవత అమ్మవారి మూలవిరాట్‌కు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గంగమ్మ జాతర సోమవారం ప్రారంభం కానుంది. లక్షల్లో భక్తులు తరలి రానున్నారు. భక్తులకు చలువ పందిళ్లు ఏర్పాటు చేయడంతోపాటు అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే మహిళలకు శాశ్వత స్నానపు గదులను, మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకువచ్చారు. ఆలయం మొత్తం విద్యుత్ దీపాలతో అలంకరించడంతో కొత్తశోభ నెలకొంది. జాతరకు ఇప్పటికే మిఠాయిబండ్లు, చెరుకుల బండ్లు, హోటళ్లు, శీతల పానీయాల దుకాణాలు, రంగుల రాట్నాలు, సర్కస్ కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. దాతల సహకారంతో అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించేదుకు పొరుగు రాష్ట్రం నుంచి పూలను తెప్పించనున్నారు. ఆలయ చైర్మన్ మురికినాటి రెడ్డయ్య, ప్రత్యేక అధికారి రవీంద్రరాజు, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డిలు ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రాయచోటి డీఎస్పీ మహబూబ్ బాషా, సీఐ జీవన్ గంగనాథ బాబు, ఎస్‌ఐ విష్ణువర్ధన్ బాబు, తమ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపట్టారు. భక్తుల దాహార్తి తీర్చేందుకు లక్కిరెడ్డిపల్లెకు చెందిన విలేకరులతో పాటు అయ్యప్ప సేవాసమితి, గంగమ్మ తల్లి సేవా సమితి, మానవతా స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు, నీళ్ల ప్యాకెట్లను పంపిణీ చేయనున్నారు. ఆలయ అర్చకులు చెల్లు నారాయణ వంశీయులు శ్రీనివాసులు, రవి, మునీంద్ర, సూరి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

ఈశ్వరా.. త్రేతేశ్వరా!

- వైభవంగా రథోత్సవం
- జనసంద్రమైన హత్యరాల



ప్రత్యేక అలంకరణలో కామాక్షీదేవి సమేత త్రేతేశ్వర స్వామి

రాజంపేట టౌన్ : జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న హత్యరాలలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం త్రేతేశ్వరుడి రథోత్సవాన్ని ఆలయ కమిటీ చైర్మన్ వెలగచెర్ల వెంకటసుబ్బారెడ్డి, దేవదాయశాఖ ఈఓ గంగవరం కొండారెడ్డిల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు 'ఈశ్వరా.. పరమేశ్వరా.. త్రేతేశ్వరా' అంటూ ప్రణమిల్లుతుండగా త్రేతేశ్వరుడి రథచక్రాలు ముందుకు కదిలాయి. త్రేతేశ్వరుడి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. అంతకు ముందు రథానికి మేకను ఆహుతిచ్చి కుంభం కూడుతో శాంతి పూజలు చేశారు. కాగా కామాక్షీదేవి సమేత త్రేతేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో, ప్రత్యేక పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. కొండపై ఉన్న ఆలయం నుంచి రథం వరకు ఉత్సవ మూర్తులను ఊరేగిస్తూ తీసుకొచ్చి రథంలో కొలువుదీర్చారు. రథంలో కామాక్షీదేవి సమేత త్రేతేశ్వరుడు విహరిస్తుండగా పెద్దఎత్తున తరలి వచ్చిన భక్తులు కనులారా దర్శించుకొని తరించారు. రథం వెంబడి పెద్దఎత్తున సాగిన భక్తుల శివన్నామస్మరణతో హత్యరాల హోరెత్తింది.

ఉత్సాహంగా జిల్లాస్థాయి బండలాగుడు పోటీలు

త్రేతేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా రాజంపేట మండలం హత్యరాలలో ఆదివారం అన్నమయ్య, వైఎస్సార్‌జిల్లాల స్థాయిలో నిర్వహించిన బండలాగుడు పోటీలు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. ఈపోటీలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చారు. బండలాగుడు పోటీలను త్రేతేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెలగచెర్ల వెంకటసుబ్బారెడ్డి ప్రారంభించారు. ప్రథమ బహుమతి రూ.50 వేలను అన్నమయ్య జిల్లా నందలూరుకు చెందిన షేక్ హబీబుల్లా ఎద్దు గెలుపొందాయి. ద్వితీయ బహుమతి రూ.40 వేలు వైఎస్సార్‌జిల్లా కమలాపురం మండలం జంగంపల్లెకు చెందిన పుత్తా నాగసుబ్బారెడ్డి ఎద్దు, తృతీయ బహుమతి రూ.30 వేలు అన్నమయ్యజిల్లా కుందనకోటకు చెందిన గుజ్జల చెన్నప్ప ఎద్దు, నాల్గవ బహుమతి రూ.20 వేలు వైఎస్సార్ జిల్లా వేముల మండలం రాగోరిపల్లెకు చెందిన మూలె రామసుబ్బారెడ్డి ఎద్దు, ఐదవ బహుమతి రూ.10 వేలను వైఎస్సార్‌జిల్లా ఎర్రగుంట్లకు చెందిన సంగటి బాబుకు చెందిన ఎద్దు గెలుపొందాయి. త్రేతేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన రథోత్సవం, బండలాగుడు పోటీల సందర్భంగా డీఎస్పీ వీఎన్‌కే.చైతన్య ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.



బండలాగుతున్న ఎద్దు

కారు- బైకు ఢీ

వృద్ధుడి మృతి



మృతి చెందిన నారాయణ

రామాపురం : కర్నూలు–చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం మండలం నల్లగుట్టపల్లె పంచాయతీ బీసీ కాలనీ బ్రిక్స్ ఫ్యాక్టరీ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గునిశెట్టి నారాయణ(68) మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు రాయచోటి పట్టణం మాసాపేట గ్రామం రెడ్డివారిపల్లెకు చెందిన బేల్దారి నారాయణ తన సమీప బంధువు రామాపురం మండలం నల్లగుట్టపల్లె గ్రామం కొత్తపల్లిలో గంగమ్మ జాతరకు బోనాలు పెడుతుండడంతో తన ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. కొత్తపల్లికి వెళ్లే రోడ్డును దాటుతుండగా రాయచోటి వైపు నుంచి కడప వైపు వెళ్తున్న ఏపీ28 డీయూ 0002 నంబరు గల కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో నారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం 108లో లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వీఎల్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు.

బైకును ఢీకొన్న కారు

ఒకరి మృతి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శేషయ్య కుమార్

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేట పంచాయతీ, బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం టీఎస్07 కేఈ1923ఎక్స్‌యువీ700 అనే నంబరుగల కారు బైకును ఢీ కొనడంతో బైకుపై ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని వద్ద లభించిన గుర్తింపు కార్డు ఆధారంగా పోలీసులు తిరుమలలో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న శేషయ్య కుమార్ (45)గా గుర్తించారు. మృతుని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

నవశకం



వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగినా లభించని సర్టిఫికెట్లు నేడు జగనన్న సురక్ష ద్వారా సత్వరమే అందుతున్నాయి. దయనీయ స్థితిలో ఉన్న సర్కారు బడుల రూపురేఖలు నాడు–నేడుతో ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి. సొంతంగా సెంటు స్థలం కొనే స్థోమత లేక.. అద్దె చెల్లించలేక అవస్థలు పడుతున్న పేదల సొంతింటి కల సాకారమవుతోంది. వెరసి పేదల బతుకులు బాగుపడ్డాయని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

–సాక్షి నెట్‌వర్క్

పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి



నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఇంతగా విద్యాభివృద్ధికి, విద్యావ్యవస్థ పటిష్టానికి చొరవ చూపలేదు. అదనపు తరగతి గదులను నిర్మించడంతో పాటు సురక్షిత తాగునీరు, తరగతి గదులలో లైటింగ్, ఫ్యాన్‌లు, ప్రహరీలు, బెంచీలు, అధునాతన టాయిలెట్‌లు తదితర అన్ని సౌకర్యాలు కల్పించారు. కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు ఏర్పాటు చేశారు. క్వాలిటీతో వాల్ పెయింటింగ్ వేయించి అందంగా తయారు చేసి ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఆసక్తిగా పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు.

- హెచ్.సుబ్బన్న, ఉపాధ్యాయుడు, ఎంపీయూపీ స్కూల్, ప్రకాష్‌నగర్, ప్రొద్దుటూరు

సొంతింటి కల నెరవేరింది



పులివెందుల పట్టణం అంబకపల్లె రోడ్డులో ఉన్న రజక కాలనీలో అద్దె ఇంటిలో నివాసముంటున్నా. నాకు సొంత ఇల్లు లేకపోవడంతో కాంగ్రెస్, టీడీపీ హయాంలో అనేక మార్లు ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నాను. అయినా సొంతింటి కల నెరవేరలేదు. నవరత్నాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం అర్హులైన పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చే విధంగా జగనన్న కాలనీల పేరుతో ఊర్లను నిర్మిస్తున్నారు. ఆ జగనన్న కాలనీలో నాకు ఇల్లు మంజూరు కావడం చాలా ఆనందంగా ఉంది. మా కుటుంబం అంతా చాకలి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. ఈ నేపథ్యంలో మాకు ఇల్లు మంజూరు కావడంతో సొంతింటి కల నెరవేరింది. మాకు చాలా ఆనందంగా ఉంది.

- ధనలక్ష్మి, పులివెందుల

నేడు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



అధికారులు, నాయకులతో చర్చిస్తున్న ముఖ్యమంత్రి సలహాదారు ఆర్.ధనుంజయరెడ్డి

ఓబులవారిపల్లె : గాదెల పంచాయతీ తల్లెంవారిపల్లె గ్రామంలో సోమవారం ఉదయం 8 గంటలకు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, సిమెంటు రోడ్లు, సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించనున్నట్లు సీఎం సలహాదారు ఆర్. ధనుంజయరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన తల్లెంవారిపల్లె గ్రామంలో రూ.3కోట్లతో నిర్మించిన నూతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో తల్లెంవారిపల్లె గ్రామంలో పలు అభివృద్ధి పనులు పూర్తయ్యాయన్నారు. వాటి ప్రారంభోత్సవానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఉమ్మడి వైఎస్సార్ జిల్లా జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మున్ని, ఈఓపీఆర్‌డీ రామ్మోహన్, సర్పంచ్ కగ్రతోటి కృష్ణయ్య, ఎంఈఓ రెడ్డెయ్య, మాజీ ఎంపీపీ రామకృష్ణయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మూరు నారాయణరెడ్డి, నాగినేని రమేష్ నాయుడు, ఎంపీటీసీ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యర్థుల నుంచి రక్షణ కల్పించాలని ఎస్పీకి విన్నపం



ప్రత్యర్థుల కొడవలి దాడిలో తగిలిన గాయాలను మీడియాకు చూపుతున్న రైతులు

మదనపల్లె : వ్యవసాయ పొలాలకు సంబంధించిన వివాదంలో ప్రత్యర్థుల నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని వాల్మీకిపురం మండలం చింతపర్తి పంచాయతీ యర్రగుంట్లబావికి చెందిన రైతులు శివ, శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం పట్టణంలోని మిషన్ కాంపౌండ్‌లో తమకు జరిగిన అన్యాయంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రత్యర్థులు, తాము ఒకే గ్రామానికి చెందిన వారమని, పక్కపక్కనే వ్యవసాయ పొలాలు ఉండటంతో 15 ఏళ్లుగా తమ మధ్య గొడవలు జరుగుతూనే ఉన్నాయన్నారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం, మధ్యవర్తుల సహాయంతో రాజీలు కుదుర్చుకోవడం పలుమార్లు చేశామన్నారు. ఈ క్రమంలో రెండురోజుల క్రితం గ్రామానికి చెందిన పవన్, రవీంద్ర, కిషోర్, సురేంద్ర, నాగేంద్ర, నరసింహులు, బాబు, నారాయణలు మూకుమ్మడిగా వచ్చి ఇంటివద్ద ఉన్న నాగరత్నను కిందపడేసి, కొడవలితో దాడి చేశారన్నారు. అడ్డు వెళ్లిన తమ ఇద్దరిని కొడవలితో గాయపరిచారన్నారు. దీంతో వాల్మీకిపురం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నామన్నారు. వాల్మీకిపురం పోలీసులకు ఫిర్యాదుచేస్తే నిందితులకే వత్తాసు పలుకుతూ, తమ గోడు పట్టించుకోవడం లేదని వాపోయారు. గ్రామానికి వెళ్లాలంటే.. చంపేస్తారేమోనని భయంగా ఉందని, రక్షణ కల్పించాల్సిందిగా వేడుకున్నారు.

మృత్యువులోనూ వీడని బంధం



మృతి చెందిన అక్క, తమ్ముడు ఇమాంబీ, పక్కీర మస్తాన్

రాజుపాళెం : నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన షేక్ ఇమాంబీ (27), ఆమె తమ్ముడు పక్కీర మస్తాన్ (26) ప్రమాదవశాత్తు కుందూనదిలో మునిగి ఆదివారం మృతి చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు షేక్ ఇమాంబీకి గత కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగలేకపోవడంతో పలు ఆలయాలు, దర్గాల వద్ద ప్రార్థనలు చేస్తుండేవారు. అమావాస్య ఆదివారం కావడంతో నంద్యాల జిల్లాలోని సిరివెళ్ల మండలంలో ఓ దర్గా వద్ద ప్రార్థనలు చేసి స్నానమాచరించి ఇంటికి వెళ్లాలని కొందరు సూచించారు. దీంతో ఇమాంబీ, ఆమె భర్త ఖాజా, పక్కీర మస్తాన్ రాజుపాళెం మండలం కూలూరు గ్రామ సమీపంలోని కుందూ నది వద్దకు వెళ్లారు. కుందూ నదిలో మునిగేందుకు ఇమాంబీ, పక్కీర మస్తాన్ నీటిలో దిగగా ఊపిరి ఆడక అక్కడికక్కడే చనిపోయారు. ఇమాంబీ భర్త ఖాజా వారు ఎంత సేపటికి రాకపోవడంతో అక్కడికి వెళ్లి పరిశీలించాడు. అప్పటికే వారిరువురు మృతి చెంది ఉన్నారు. ఈ విషయాన్ని ఖాజా స్నేహితులు, బంధువులతోపాటు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటన స్థలాన్ని ఏఎస్‌ఐ సిద్ధయ్య, హెడ్‌కానిస్టేబుల్ ఖాజా, పోలీసు క్రాంతి పరిశీలించారు. మృతురాలు ఇమాంబీకి కుమార్తె, కుమారుడు, మృతుడు పక్కీర మస్తాన్‌కు నాలుగు నెలల కుమార్తె ఉంది.

రైలు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

మదనపల్లె : అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించి, గాయాలపాలైన సంఘటన ఆదివారం కురబలకోట మండలంలో జరిగింది. తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు పంచాయతీ చాకలవారిపల్లెకు చెందిన రెడ్డెప్ప(60) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం తనువు చాలించాలని నిర్ణయించుకుని రైలు కింద పడాలని కురబలకోట రైల్వేస్టేషన్ సమీపానికి చేరుకున్నాడు. మెల్లగా కదులుతున్న రైలు కింద పడేందుకు ప్రయత్నించాడు. అయితే అదృష్టవశాత్తు రైలు ఢీకొని, రెడ్డెప్ప ట్రాక్ పక్కన పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. గమనించిన స్థానికులు 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కదిరి రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మహబూబ్‌బాషా కేసు విచారణ చేస్తున్నారు.

ఆటో ఢీకొని..


ద్విచక్రవాహనంలో వెళుతున్న ఓ వ్యక్తిని ఆటో ఢీకొనడంతో గాయపడిన సంఘటన ఆదివారం పట్టణంలో జరిగింది. కృష్ణానగర్‌కు చెందిన కె.ఫకృద్దీన్(49) స్థానికంగా టిఫిన్ హోటల్ నిర్వహిస్తున్నాడు. ఆదివారం మంజునాథ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటివద్దకు వెళ్లి ద్విచక్రవాహనంలో కృష్ణానగర్‌కు వస్తుండగా, మార్కెట్‌యార్డు సమీపంలో ఆటో ఢీకొంది. ప్రమాదంలో ఫకృద్దీన్ తీవ్రంగా గాయపడగా, ఆటో డ్రైవర్ ఘటనాస్థలం నుంచి వాహనంతో సహా పారిపోయాడు. గమనించిన స్థానికులు బాధితుడిని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

మందలిస్తే.. కత్తితో పొడిచాడు

పెద్దమండ్యం : సొంత బావమ్మర్ది కదా అని మందలిస్తే కత్తితో పొడిచి గాయపరిచిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. ఈ సంఘటనపై బాధితుడి తల్లి కావలి భూదేవి ఆదివారం ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పెద్దమండ్యం పంచాయతీ బురుజుకురవపల్లెకు చెందిన కావలి అశోక్‌కుమార్ టమాటా పంటను సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. రోజువారీగా టమాటా కాయలు కోసుకొని మండీకి తరలించేవాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి తన పొలంలో టమాటాను గుర్తుతెలియని వ్యక్తులు కోసుకొని పోయినట్లు గుర్తించాడు. ఈ విషయమై చుట్టూ పల్లెల్లో తెలియజేసి, సమీపంలోని గుర్రంకొండ, కలకడ టమాటా మండీలలో మండీ యజమానులను అడిగాడు. శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో త్రీవీలర్ ఆటోలో టమాటాలు వచ్చినట్లు మండీ యజమాని ఒకరు తెలిపారు. ఈ విషయమై పక్కనే ఉన్న గెలసింవారిపల్లెకు చెందిన ఓ వ్యక్తిని బాలే శ్రీకాంత్ (19) అనే యువకుని ఆటో నంబరు కావాలని రైతు కావలి అశోక్‌కుమార్ అడిగాడు. ఆటో నంబరు తన వద్ద లేదని ఆ వ్యక్తి రైతుకు తెలిపాడు. అయితే రైతు అశోక్‌కుమార్ ఆటో నంబరు అడిగినట్లు శ్రీకాంత్‌కు గెలసంవారిపల్లెకు చెందిన వ్యక్తి చెప్పాడు. ఈ విషయమై రైతుకు, ఆటో డ్రైవర్‌కు మధ్య వాగ్వాదం జరిగింది. అశోక్‌కుమార్ చిన్నాన్న కుమారుడు లక్ష్మీపతికి శ్రీకాంత్ స్వయానా బామ్మర్ది అవుతాడు. ఆటో నంబరు అడిగినందుకు పెద్ద, చిన్న తేడా లేకుండా ఎందుకు మాట్లాడినావు అని బామ్మర్దిని లక్ష్మీపతి మందలించాడు. పల్లెకు సమీపంలో ఎస్సార్ పెట్రోల్ బంక్ వద్దకు ద్విచక్ర వాహనంలో వచ్చిన లక్ష్మీపతిని ద్విచక్రవాహనంలో ఉండగానే ఒక్కసారిగా అతని బామ్మర్ది కత్తితో దాడి చేశాడు. నడుం భాగంలో కత్తితో పొడవడంతో తీవ్ర రక్తస్రావమైంది. అతన్ని హుటాహుటిన పెద్దమండ్యంకు తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. వెంటనే 108 లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అక్కడనుండి తిరుపతికి తరలించారు. బాధితుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ మధుసూధనాచారి తెలిపారు.

రాయచోటిని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదాం

- ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి
- 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి అర్బన్ : రాయచోటిని అభివృద్ధిలో అగ్ర స్థానంలో నిలపడమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని నాజ్‌హాల్ సమీపంలో షాకీర్ ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మౌలా, అమీర్, మహబూబ్‌బాషా, జంరూద్, ఖాదర్‌వలీ, రాకెట్‌బీడీ యజమాని మహబూబ్‌బాషా, ఖలీల్‌బాషా, ఖాదర్‌హుస్సేన్, నూరుద్దీన్, ఖాదర్ హుస్సేన్, ఖాదర్‌బాషా, సొహెల్, సమీఉద్దీన్, రియాజ్, రహంతుల్లా తదితర కుటుంబాల వారు ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయచోటి పట్టణం గతంలో ఎలా ఉంది? ప్రస్తుతం ఎలా ఉంది ? అనేది ఆలోచించాలన్నారు. గత ఎన్నికల సమయంలో సీఎం జగన్ యిచ్చి న హామీలను వందశాతం నెరవేర్చారన్నారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేయించడం ద్వారా మరో మారు జగనన్నను సీఎంగా చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దిల్లీస్ ఫయాజ్‌బాషా, వైస్‌చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, జెడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, కౌన్సిలర్ షబ్బీర్, మాజీ కో–ఆప్షన్ సభ్యుడు జాఫర్ అలీఖాన్, పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రహిమాన్, ఆసిఫ్‌అలీ, గౌస్‌ఖాన్, మురికినాటి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి

రాయచోటి: జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి అందిందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఆ పార్టీలను వీడి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బలరామరాజు వీధిలో 20 కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో అబుజర్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మగ్బూల్, ఇమ్రాన్, వాజీద్, ముబారక్, సాదిక్, ఆసీఫ్, ఆజం, పార్వతమ్మ, షబానా, ఇనాముల్లా, గౌస్‌పీర్, అబ్దుల్ రజాక్, మహబూబ్ పీర్, కై జర్ అహమ్మద్, గౌస్ బాషా, ఫయాజ్ అలీ తదితర కుటుంబాలు ఉన్నాయి.

మేదర వీధి, బోస్‌నగర్‌లలో మైనార్టీలు..

పట్టణంలోని బండ్లపెంట, మేదర వీధి, లక్ష్మి థియేటర్ బ్యాక్ సైడ్, విజ్డమ్ స్కూల్ వీధులకు చెందిన వంద కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరిలో టీడీపీ సీనియర్ నాయకులు ఖాయంకాని ఇబ్రహీం, ఖలీల్, హిసార్ హుల్లా ఖాన్, మహ్మద్ గౌస్, జమీఉల్లా తదితరులు ఉన్నారు.

కొత్తపల్లిలో...

కొత్తపల్లిలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో గౌస్ బాషా, మస్తాన్, షామీర్, అంజాద్, మహమ్మద్ అలీ, ఖాదర్ బాషా, మహబూబ్ బాషా, సుహెల్, నవాజ్, మన్సూర్, హిదాయత్, అక్బర్, జమీల్, జబివుల్లా, సాదిక్, అహ్మద్, ఖాదర్ బాషా, యూనుస్, జాకీర్, అన్నూ, రియాజ్, ముష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

బోస్‌నగర్‌లో..

బోస్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ అలీ, అబ్బాస్ అలీ, హరూన్ తదితర కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి వైఎస్సార్ సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, వైస్ చైర్మన్ ఫయాజ్ రెహమాన్, మదనపల్లి పరిశీలకులు హబీబుల్లా ఖాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారీ మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొలిమి హరూన్ బాషా, కౌన్సిలర్లు షబ్బీర్, ఆసీఫ్ అలీఖాన్, ఫయాజ్ అహ్మద్, రియాజ్, అల్తాఫ్, మాజీ కో–ఆప్షన్ జాఫర్ అలీఖాన్, గౌస్ ఖాన్, అన్నా సలీం, అజ్మతుల్లా, సున్నా, నవాజ్ క్రిష్, ఫైరోజ్ ఇన్నా ముల్లా, బేపారి అసద్ తదితరులు పాల్గొన్నారు.